క్లుప్తంగా

క్రీడాకారులకు అభినందన



క్రీడాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి: రగ్బీ పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులను మంగళవారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అభినందించారు. 8వ రాష్ట్ర స్థాయి సీనియర్ అంతర్ జిల్లాల రగ్బీ చాంపియన్‌షిప్ పోటీలు తూర్పుగోదావరి జిల్లా పీఠాపురంలో నిర్వహించారు. శ్రీకాళహస్తికి చెందిన క్రీడాకారులు 4వ స్థానం సాధించారు. మంగళవారం వైఎస్‌ఆర్‌సీపీ కార్యాలయంలో క్రీడాకారులను అభినందించారు. పురుష, మహిళా క్రీడాకారులకు గతంలో ఎమ్మెల్యే జెర్సీలను స్పాన్సర్ చేశారు. మధు, కందారపు మురళి, పుల్లయ్య, గోపిగౌడ్, సుధాకర్‌రెడ్డి, నాగార్జున పాల్గొన్నారు.

కళాశాలలో చేర్పించాలని ప్రచారం

బుచ్చినాయుడుకండ్రిగ: పదవ తరగతి పాసైన విద్యార్థినులను స్థానిక జిల్లా పరిషత్ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీయెట్‌లో చేర్పించాలని ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ విజయకుమారి, అధ్యాపకులు గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, గ్రూపుల్లో ప్రవేశానికి టెన్త్ ఉత్తీర్ణులైన బాలికలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒక్కో గ్రూపులో 40 సీట్ల చొప్పున ఉన్నాయని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9703479970 నంబరును సంప్రదించాలని తెలిపారు.

అకాల వర్షం



బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో మంగళవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన అకాల వర్షం కురిసింది. మండలంలో 150 ఎకరాల్లో మామిడి చెట్ల కాయలు నేలరాలయడంతోపాటు 10 ఎకరాల్లో మిరపపంట దెబ్బతిందని రైతులు కన్నీటిపర్యంతమయ్యారు. తడిసిన మిరప కాయలను ఆరబెట్టుకునే ప్రయత్నాల్లో పడ్డారు. మరోవైపు ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజానీకానికి వర్షం ఉపశమనం కలుగజేసింది.

పిచ్చాటూరులో..



పిచ్చాటూరులో కురుస్తున్న వర్షం

పిచ్చాటూరు: పిచ్చాటూరు, నాగలాపురం మండలాల్లో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు పెనుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. మామిడి పంట తీవ్రంగా దెబ్బతిందని రైతులు వాపోయారు. మరోవైపు విద్యుత్ సరఫరా అంతరాయం కలిగి ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. అయితే ఎండవేడిమితో అల్లాడిపోతున్న ప్రజానీకానికి వర్షం ఊరటనిచ్చింది.

అమ్మవారికి వెండి కవచం సమర్పణ



వెండి కవచం, తొడుగులతో పర్వతాల గంగమ్మ

రేణిగుంట: మండలంలో కరకంబాడి పంచాయతీ తారక రామానగర్‌లోని పర్వతాల గంగమ్మకు మంగళవారం వెండి కవచం, తొడుగులను సానరాళ్లమిట్ట సుబ్బు అలియాస్ సుబ్రమణ్యం సమర్పించారు. వీటిని ఆలయ అర్చకులు అమ్మవారికి అలంకరించారు. అనంతరం అన్నదానం చేశారు. అలాగే తారక రామానగర్ ఇన్‌చార్జి మన్యం శ్రీనివాసులురెడ్డి అమ్మవారిని దర్శించుకుని మహిళలకు సారె అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ టి.రవీంద్ర, కృష్ణమూర్తి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మినీ టెంపో-బస్సు ఢీ ఇద్దరికి గాయాలు

ఏర్పేడు: మినీటెంపో-బస్సు ఢీకొనడంతో ఇద్దరు గాయపడిన సంఘటన మంగళవారం రాత్రి మండలంలోని మేర్లపాక వద్ద చోటుచేసుకుంది. ఏర్పేడు సీఐ శ్రీహరి కథనం.. రేణిగుంట నుంచి శ్రీకాళహస్తికి వెళుతున్న మినీ టెంపో ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొంది. ఈ ప్రమాదంలో మినీ టెంపో డ్రైవర్ శివమణి, అందులో ప్రయాణిస్తున్న రఫీకి స్వల్పగాయాలయ్యాయి. టెంపో ముందు భాగం ధ్వంసమైంది. అదృష్టవశాత్తు బస్సులోని వారెవరూ గాయపడలేదు. గాయపడిన ఇద్దరిని 108లో తిరుపతి రుయాకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆకాంక్షలకు మించి సంక్షేమం



శ్రీకాళహస్తి : కేక్ కట్ చేసి మహిళకు తినిపిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



బుచ్చినాయుడుకండ్రిగ బస్టాండ్ వద్ద మహిళలకు చీరలు పంచుతున్న నాయకులు

- చంద్రబాబుకు మరోసారి ప్రజలు బుద్ధి చెప్పడం తథ్యం
- వైఎస్సార్ సీపీ నాలుగేళ్ల పాలన సంబరాల్లో సత్యవేడు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యేలు

నారాయణవనం/శ్రీకాళహస్తి: అశేష ప్రజాదరణతో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ సీపీ నాలుగేళ్ల పాలనలో ప్రజల ఆకాంక్షలకు మించి సంక్షేమం, అభివృద్ధి చేసిందని, ప్రజల్లో గూడుకున్న అభిమానమే ఇందుకు నిదర్శనమని సత్యవేడు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యేలు కోనేటి ఆదిమూలం, బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. జగనన్న మాట ఇచ్చారంటే.. చేతల్లో చూపిస్తారనేది ప్రజల్లో నమ్మకం బలంగా నాటేలా పరిపాలన చేయడం సీఎంకే దక్కిందన్నారు. నాలుగేళ్ల పాలన సంబరాలను మంగళవారం నారాయణవనం, శ్రీకాళహస్తిలో నిర్వహించారు. నారాయణవనం బైపాస్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఆదిమూలం నివాళులు అర్పించారు. కార్యకర్తలు, నాయకుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అలాగే శ్రీకాళహస్తిలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి వేడుకలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ, 'కులం చూడం.. మతం చూడం.. పార్టీ చూడం.. ప్రాంతం చూడం.. అర్హతే ప్రామాణికం' అన్న సీఎం జగన్ నాలుగేళ్ల పాలనలో చేసి చూపించారని అన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ధైర్యం చేయని.. గాంధీ కలలు గన్న స్థానిక పాలనను సచివాలయ వ్యవస్థ రూపంలో తెచ్చి ప్రభుత్వ సేవలను ప్రజల గడప వద్దకు చేర్చి చరిత్ర సృష్టించారని అన్నారు. అభివద్ధి, సంక్షేమం అంటే ఏమిటో చేతల్లో చూపిన నేతగా నిలిచారని, ఈ నాలుగేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్షనేత, మాజీ సీఎం చంద్రబాబు, ఎల్లోమీడియా దుష్ప్రచారం చేస్తున్నాయని, అయినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని, వారికి వాస్తవాలు కళ్లకు కట్టినట్లు తెలుసన్నారు. దత్తపుత్రుడు, ఎల్లోమీడియాతో కలిసి ఎన్ని కుట్రలు చేసినా బాబుకు వచ్చే ఎన్నికల్లోనూ ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ప్రజా సంక్షేమం కోసం శ్రమిస్తున్న జగనన్నకు ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరారు. ఈ వేర్వేరు కార్యక్రమాల్లో నారాయణవనం మండల కన్వీనర్ సొరకాయలు, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ కోనేటి బాబు, వైస్ ఎంపీపీ శివశంకర్, సర్పంచులు ధర్మలింగం, నాగూరు, రామ్మూర్తి, పార్టీ నాయకులు అన్నాదొరై, గురుస్వామి, చిన్నదొరై, సొరకాయలు, మోహన్, తిరువెంగడం, చీరాలయ్య, ఏలుమలై, అయ్యప్ప, రమేష్, గోవిందశెట్టి పాల్గొన్నారు.

వరదయ్యపాళెంలో..

వరదయ్యపాళెం: నాలుగేళ్ల పాలన సంబరాలను స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి మాట్లాడారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు దామోదర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ హరిబాబురెడ్డి, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్‌బాబు, జేసీఎస్ మండల కన్వీనర్ చిన్నా, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చంద్రారెడ్డి, మండల యూత్ కన్వీనర్ వినోద్ యాదవ్, మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ పాల సుబ్రమణ్యం రెడ్డి, డైరెక్టర్లు బుజ్జమ్మ, వీరాస్వామి, సునీల్, మండల ప్రధాన కార్యదర్శి కంచరపాళెం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పిచ్చాటూరులో..

పిచ్చాటూరు: స్థానిక వైఎస్ఆర్ విగ్రహం వద్ద పార్టీ నాయకులు భారీ కేక్ కట్ చేసి నాలుగేళ్ల పాలన సంబరాలు నిర్వహించారు. వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు మాట్లాడారు. సచివాలయ మండల కన్వీనర్ తొప్పయ్య, వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగ కార్యదర్శి గజేంద్ర, ఎంపీటీసీ సభ్యులు రమేష్ రాజు, శోభన్, సర్పంచ్ అన్నాదురై, నాయకులు సుబ్రమణ్యం రెడ్డి, కిరణ్‌కుమార్, బాబు రెడ్డి, ఆర్ముగం రెడ్డి, వెంకటేష్, రమేష్, శరత్, చెంగల్రాయ రెడ్డి, రుకేష్ పాల్గొన్నారు.

సచివాలయాలలో..

నారాయణవనం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన నాలుగు వసంతాలు పూర్తి చేసుకోవడం పురస్కరించుకుని మండలంలోని 12 గ్రామ సచివాలయాలలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించారు. సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

సత్యవేడులో..

సత్యవేడు: స్థానిక మూడు రోడ్ల కూడలిలోని వైఎస్సార్ విగ్రహం సమీపాన పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ కే.సుశీల్ కుమార్ రెడ్డి, పలువురు నాయకులు మాట్లాడారు. సింగిల్ విండోఅధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, మాస్టర్ స్కూల్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ బొప్పన సోమశేఖర్, సర్పంచ్ మంజుల, రమేష్, వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు శ్యాంప్రసాద్‌రెడ్డి, గోవిందస్వామి, ఆరూరు శేఖర్, పునిద కుమార్, రమణయ్య, ఆనందరెడ్డి, ఎంపీ రవి, చిన్నబ్బ తదితరులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగలో..

బుచ్చినాయుడుకండ్రిగ: నాలుగేళ్ల పాలన సంబరాలను మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ అరణి విద్యానాథరెడ్డి నేతృత్వంలో నీర్పాకోటలోని వైఎస్సార్ విగ్రహం వద్ద నిర్వహించారు. సర్పంచ్ వెంకటమ్మ, నాయకులు మణినాయుడు, మోహన్ రావు, కారణిహరిబాబు, తులసీరామ్, ఇమామ్ బాషా, కారణి హరిబాబు, లక్ష్మీపతిరెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగూర్, వేంకటేష్, మీరారెడ్డి, గిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ వద్ద..

బుచ్చినాయుడుకండ్రిగలోని బస్టాండ్ వద్ద నిర్వహించిన వేడుకల్లో పార్టీ నాయకులు మహిళలకు చీరలు, పీహెచ్‌సీలోని రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఉగ్గుమూడి సంధ్య, ఎంపీపీ సుబ్బలక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ జయచంద్రనాయుడు, వైస్ ఎంపీపీలు మునికృష్ణారెడ్డి, మునెమ్మ, ఏఎంసీ మాజీ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, నాయకులు రవిరెడ్డి, కోటేశ్వరరావు, గెడితొట్టి గురవయ్య, ప్రసాద్‌పాల్, గిరి, దశకుమార్, ఎంపీటీసీ సభ్యులు రవి తదితరులు పాల్గొన్నారు.



బుచ్చినాయుడుకండ్రిగ: కేక్ కట్ చేస్తున్న విద్యానాథరెడ్డి, నాయకులు



పిచ్చాటూరులో..



నారాయణవనం-2 సచివాలయంలో కేక్ కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు



వరదయ్యపాళెంలో..



సత్యవేడులో..

శాస్త్రోక్తంగా కుంభాభిషేక పూజలు



గణపతి పూజ చేస్తున్న వేదపండితులు

తొట్టంబేడు (శ్రీకాళహస్తి): స్థానిక బీపీ అగ్రహారం (నడివీధి)లోని నూతన రామాలయంలో నిర్వహిస్తున్న మహా కుంభాభిషేక వేడుకల్లో భాగంగా మంగళవారం ఉదయం గణపతి పూజ, దీక్షాధారణ, అఖండ దీపారాధన, అంకురార్పణ, కలశ స్థాపన తదితర కార్యక్రమాలను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. బుధవారం ఉదయం నుంచీ మరికొన్ని కార్యక్రమాలు నిర్వహిస్తారు. గురువారం సీతారాముల విగ్రహ ప్రతిష్ఠాపన, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం 4గంటలకు సీతారాముల కల్యాణోత్సవం, 6గంటలకు ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు రామాలయ కమిటీ, గ్రామ పెద్దలు తెలియజేశారు. విగ్రహ ప్రతిష్ఠాపనకు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం హాజరు కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



నూతన సీతారాముల మందిరం

క్రికెట్ విజేత సూరి లెవెన్స్



షీల్డుతో విజేత జట్టు

రేణిగుంట: రేణిగుంట వడ్డిమిట్ట మైదానంలో నిర్వహిస్తున్న బాల మెమోరియల్ హార్డ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్ మంగళవారం ఉత్కంఠ భరితంగా జరిగాయి. హోరాహోరీగా సాగిన ఫైనల్స్‌లో వేణుగోపాలపురానికి చెందిన సూరి లెవెన్స్, టీపీఆర్ ఫిషెస్ జట్టుపై విజయం సాధించింది. విజేత జట్టుకు వడ్డిమిట్టకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు రమణ రూ.20వేలు నగదు, షీల్డులను అందజేశారు. రన్నర్‌గా నిలిచిన జట్టుకు తపస్య స్కూల్ కరెస్పాండెంట్ విక్రమ్ రూ.12,116, మూడవ స్థానంలో నిలిచిన టీపీఆర్ బ్రదర్స్ జట్టుకు రూ.6,116అందజేశారు. కార్యక్రమంలో ఆర్గనైజర్లు సురేష్, కిషోర్, శ్రీకాంత్, ప్రేమ్, మహేష్, సాయి, రామయ్య, హరి, గిరి, వంశీ, శీను తదితరులు పాల్గొన్నారు.

● అపూర్వ కలయిక



గురుదేవులతో 2005 బ్యాచ్ విద్యార్థులు

పిచ్చాటూరు: స్థానిక జెడ్పీ హైస్కూల్లో మంగళవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 2005లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు కలిశారు. తమ ఉన్నతికి బాటలు వేసిన అప్పటికి ప్రధానోపాధ్యాయుడు మునిరాజ, టీచర్లు క్రిష్ణమరాజు, మునిక్రిష్ణయ్య, సుబ్రమణ్యం, ఉషా, మంజుల పాండియన్, రామ్మూర్తి, ప్రేమ్ కుమార్‌లను ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు అందుకున్నారు. జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ సందడి చేశారు. స్కూలు అభివృద్ధికి తమవంతు చేయూతనిస్తామన్నారు.

భీముడి ఉత్సవమూర్తి ఊరేగింపు



పుర వీధుల్లో ఊరేగుతున్న భీముడి ఉత్సవమూర్తి

ఏర్పేడు: మండలంలోని పాత వీరాపురంలో ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం భీమసేనుని ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. తొలుత స్వామి అమ్మవార్లకు అభిషేక పూజలు చేసి అలంకరించారు. అనంతరం ద్రౌపదీ స్వయంవరం, ద్రౌపదీ కల్యాణం, బకాసుర వధ ఘట్టాల ప్రదర్శన అలరించింది. భీమసేనుని ఉత్సవమూర్తిని పురవీధుల్లో ఊరేగించారు. సర్పంచ్ మంజుల, ఆలయ చైర్మన్ మాధవరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గురవారెడ్డి, మాజీ జెడ్పీటీసీ మునిరంగారెడ్డి, మాజీ ఎంపీటీసీలు మునిరత్నం రెడ్డి, కోదండరామిరెడ్డి, రవి పాల్గొన్నారు.

పురాతన విగ్రహాలను కాపాడుకుందాం



పురాతన విగ్రహాలను పరిశీలిస్తున్న అంజూరు తారక శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: పురాతన విగ్రహాలను కాపాడుకుందామని శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. దిగువ సన్నిధివీధిలో 50 అడుగుల రోడ్డు విస్తరణలో తొలగించడానికి ఉద్దేశించిన బ్రాహ్మణ సేవా సంఘం రావిచెట్టు వద్ద ఉన్న ఉన్న నాగశిలలు, విగ్రహాలను వెనుక భాగంలో ప్రతిష్ఠించేందుకు ఆ సంఘం అధ్యక్షుడు సింగరాజు ప్రకాశం శాస్త్రితో అంజూరు చర్చించారు. ఆయన మాట్లాడుతూ, శ్రీకాళహస్తీశ్వరాలయానికి నిత్యం వేలాదిగా భక్తులు వస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో సన్నిధి వీధిలో ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోందని, ఈ నేపథ్యంలో బ్రాహ్మణ సేవా సంఘంతో చర్చించి 50 అడుగుల రోడ్డు విస్తరణలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయంలో కూడా వినాయక స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఆలయ అధికారులు, కిషోర్‌కుమార్, తులసీశర్మ, ప్రముఖులు ధన, కల్యాణ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుగంగ పంప్ హౌస్ పరిశీలన



పంప్ హౌస్ వద్ద పరిశీలిస్తున్న సర్పంచ్ నగేషం

రేణిగుంట: రేణిగుంట ప్రజల దాహార్తిని తీర్చే తెలుగు గంగ పైపులైను పంప్ హౌస్ వద్ద విద్యుత్ వైర్లు కాలిపోవడంతో సర్పంచ్ నగేషం మంగళవారం పరిశీలించారు. సోమవారం రాత్రి ఇవి కాలిపోయినట్లు తెలుసుకున్నారు. వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం వేళకు పనులు పూర్తి చేసి తాగునీటి సరఫరా పునరుద్ధరిస్తామని సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, పంచాయతీకి చెందిన సుబ్బరాజు పాల్గొన్నారు.

వరదయ్యపాళెంలో వడగండ్ల వాన



వరదయ్యపాళెంలో కురుస్తున్న వర్షం



రోడ్డుపై పడిన వడగండ్లు

వరదయ్యపాళెం: మండలంలో మంగళవారం సాయంత్రం పెనుగాలులతో కూడిన వడగండ్ల వాన కురిసింది. స్థానిక ప్రధాన రోడ్లు, వాహనాలపై, ఇళ్లపైన పెద్ద శబ్దంతో వడగండ్లు పడడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. రోడ్లపై పడిన వడగండ్లను చిన్నారులు సేకరించి, అవి కరిగేంతవరకూ అటూ ఇటూ తిప్పుతూ సంబరపడ్డారు.

నేడు వలంటీర్లకు సన్మానం

పిచ్చాటూరు: నాగలాపురం మండల కేంద్రంలో బుధవారం ఉదయం 9 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వలంటీర్లను సన్మానిస్తారని మండల వైఎస్ఆర్ సీపీ కన్వీనర్ అపరంజిరాజు తెలిపారు. మండలంలోని గ్రామ వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు హాజరు కావాలని ఆయన కోరారు.

రుణాలు మంజూరు చేయాలి

నాయుడుపేటటౌన్: బ్యాంకర్లు రైతులకు విరివిగా రుణలు మంజూరుచేయాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సుభాష్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో మంగళవారం మండల పరిధిలోని అన్ని బ్యాంక్ మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్‌లతో సమావేశం నిర్వహించారు.